స్వర్ణ భారతజ్యోతి
తెలుగు దినపత్రిక
20 సోమవారం జనవరి 2025

# చర్చి నిర్వాహకులు కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలపెట్టకూడదు ...

## - ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నడుచుకోవాలి.....- కార్పొరేటర్ జీవన్ రెడ్డి .





హయత్ నగర్ జనవరి 20 భారత జ్యోతి.
కాలనీలో ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకొని నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ సెల్లార్ ఏర్పాటు చేయడమే కాకుండా అట్టి దానిలో చర్చి కార్యకలాపాలు నిర్వహిస్తూ డీజే సౌండ్ పెట్టి ఇతరులకు ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆదివారం చర్చి నిర్వాహకులను అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ పరిధిలోని భాగ్యలత బీడీఎల్ కాలనీ కి చేరుకొని కాలనీవాసులతో పాటు చర్చి నిర్వాహకులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలలో నూతనంగా నిర్మాణాలు చేపట్టే ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలను ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని చర్చి నిర్వాహకులు కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ అనుమతులు ప్రకారమే నడుచుకోవాలని కార్పోరేటర్ సందర్భంగా వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు వెదురుద్దంగా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపట్టి చర్చి కార్యకలాపాలు నిర్వహిస్తుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని కార్పొరేటర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. జిహెచ్ఎంసి అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మాధవరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నాయకులు రవీందర్ బాబు, శంకర్ రెడ్డి ,నాగేశ్వరరావు ,జనార్దన్ రెడ్డి ,బాల సైదులు, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం పోరాడిన మహా యోధుడు పండుగ సాయన్న.



మహేశ్వరం జనవరి 20 భారత జ్యోతి
తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న నిత్యం పేద ప్రజల కోసం ఆలోచించేవాడని రజాకారుల అన్యాయాలను ఎదిరించి నిలిచి ప్రతి ఒక్కరికి అండగా నిలిచాడని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్లగూడ చందన చెరువు కట్టపై ముద్దిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిరంకుష నిజం అధికారులను ప్రశ్నించే వారిని ఎదిరించి తన సొంత సైన్యాన్ని స్థాపించుకొని పోరాడిన పోరాట యోధుడని అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్ తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు మాట్లాడుతూ ఆకలితో అల్లాడుతున్న గ్రామ ప్రజలకు చేయూతనిచ్చిన మహానీయుడు పండుగ సాయన్నఅని శ్రీరాములు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శివశంకర్ ముదిరాజ్ ,సభ అధ్యక్షులు దయానంద ముదిరాజ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి ,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, మాజీ బిజెపి ఉపాధ్యక్షులు పెండ్యాల నరసింహ, కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, భీమ్రాజ్, గౌరీ శంకర్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్ ,బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, సోమేశ్వర్ ,దాసరి తిరుపతిరెడ్డి, గడ్డం జగన్, కాశిరాం యాదవ్ ,గోపీనాథ్ ,తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గురించి పట్టించుకోని విద్యుత్ అధికారులు

## - ప్రమాదం జరిగితేనే స్పందిస్తారు అంటున్నా కార్పొరేటర్ నరసింహారెడ్డి.

ఎల్బీనగర్ జనవరి 20 (భారత జ్యోతి)
విద్యుత్ వైర్లు ఉయ్యాల లాగా ఊగుతూ షార్ట్ సర్క్యూట్ అవుతున్నదని దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తక్షణమే స్పందించి బాలాజీ నగర్ కాలనీలో లూజ్ వైర్లు సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విద్యుత్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో బాలాజీ నగర్ కాలనీవాసులు రోడ్ పైకి వచ్చి ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యుత్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అయినా ఎలక్ట్రిసిటీ అధికారు లు డబ్బులు వచ్చే పనులు మాత్రమే చేస్తూ అతి ఉత్సాహం చూపిస్తున్నారని ప్రజల గురించి పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . ఎం ఈ రెడ్డి ఫంక్షన్ సమీపంలో నిర్మిస్తున్న అతి పెద్ద అపార్ట్మెంట్ల దగ్గర ఉన్న కరెంటు పోల్స్ ను తీసి రోడ్డు మధ్యలో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే విధంగా వేశారని ఆ ప్రాంతంలో వాటర్ లైన్లు చూడకుండా వాటిపైన కరెంటు పోల్స్ వేశారని దీని వలన రాబోయే రోజుల్లో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా కాలనీవాసుల అగ్రహం వ్యక్తం చేశారు. బాలాజీ నగర్ కాలనీవాసులు రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ బాలాజీ నగర్ లో గత ఐదు సంవత్సరాల నుండి లూజు వైర్లు ఉయ్యాల ఊగుతూ తెగిపోయి నా సంఘటనలు అనేకం ఉన్నాయని ఈ విషయంపై పలుమార్లు ఆటోనగర్ సెక్షన్ అధికారులకు ఫిర్యాదు చేసిన అట్టి ఫిర్యాదులు బుట్ట దాఖలైనా యి తప్ప కార్యరూపం దాల్చలేదని కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి ,శ్రీశైలం, కృష్ణ గౌడ్ ,యాదగిరి గౌడ్, జనార్దన్ రెడ్డి, డాక్టర్ దశరథ ,శంకర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఉమా, సువర్ణ ,యశోద ,రమేశ్వరి తదితరులు పాల్గొన్నారు



# కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ జీవన్ రెడ్డి.

హయత్నగర్ జనవరి 20 భారత జ్యోతి .
డివిజన్ పరిధిలోని యశోద ఎంక్లేవ్ కాలనీవాసులు స్వచ్ఛందంగా నూతనంగా నిర్మించుకున్న కాలనీ కామన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యశోద ఎంక్లేవ్ కాలనీవాసుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతారని నిరంతరం పాటుపడతానని కార్పొరేటర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు అమర్నాథ్, జగన్మోహన్ రెడ్డి కొండ చంద్రశేఖర్, యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత డ్రగ్స్ ఫైబర్ నేరాలకు దూరంగా ఉండాలి

## - గ్రామాల అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి ..... చిలుక మధుసూదన్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం జనవరి 20 భారత జ్యోతి.
నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తు గురించి ఆలోచించుకొని ముందుకు సాగాలని అలాగే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. అనాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఏపిఎల్ పదవ అనాజ్ పూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పది బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధానోత్సవం చేశారు

# సమాజ సేవలో తాను ఎల్లప్పుడూ ముందుంటా .


## -కార్పొరేటర్ లచ్చిరెడ్డి.



వనస్థలిపురం జనవరి 19 భారత జ్యోతి .
సమాజసేవ తనకెంతో ఇష్టమని భవిష్యత్తులో లయన్స్ క్లబ్ వారు నిర్వహించే అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని బి.యన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి పేర్కొన్నారు. శనివారం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో వనస్థలి క్రాంతి క్లబ్ సర్వసభ్య సమావేశం మధుర రెసిడెన్సి లో నిర్వహించారు .ఈ సర్వసభ్య సమావేశానికి కార్పొరేటర్ లచ్చిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి లయన్ క్లబ్ మెంబర్గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. లయన్ సాదు శ్యామ్ ప్రసాద్ జిల్లా కోఆర్డినేటర్ గా ప్రమాణ స్వీకారం చేయించగా లైన్ నందిరాజు లక్ష్మీనారాయణ క్లబ్ అధ్యక్షులు మెంబర్ కు అంతర్జాతీయ పిన్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్ క్లబ్ నిరుపేద పిల్లలకు బెడ్లు కొనడం కోసం కార్పోరేటర్ ఈ సందర్భంగా వారికి పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లయన్ వాసుదేవరావు. క్లబ్ కార్యదర్శి లయన్ సాధు కృష్ణ కిషోర్. కోశాధికారి లయన్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఆపద సమయములో నిరుపేదలకు ఒక వరంలాంటిది

## -మధుయాష్కీ గౌడ్



ఎల్బీనగర్ జనవరి 19 భారత జ్యోతి
సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. శనివారం అయినా తన నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకుసీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత ఉపశమనం పొందుతున్నారని మధుయాష్కీ గౌడ్ గారు పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీ గారిని సంప్రదించగా.. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు... కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక లబ్ధి పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎల్బీనగర్ సద్గురు నగర్ కు చెందిన కె. కైలాష్ (రూ.60, 000/-), వనస్థలిపురం శ్రీరామ్ నగర్ కాలనీ చెందిన శక్తి రోహన్ (40,500/-), హయత్ నగర్ కు చెందిన షేక్ అశ్వక్ (25,000/-) , వనస్థలిపురం కు చెందిన లక్ష్మమ్మ (60,000-/) లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, కొండోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

